* బంధకములలో పడియుండియూ నిరీక్షణ గలవారలారా!

దినదినమును వధకు సిద్ధమైన గొర్రెవలె ఉన్నవారలారా!

మీ తలలు మరలా పైకి ఎత్తుడి

మీ ధూళిని దులిపి లేచి నిలువుడి

మీ కోటలో మరలా ప్రవేశించుడి

**Double Portion – Hey! Double Portion**

**యేసయ్యలోన యిది నీ స్వాస్థ్యము**

**Double Portion – Hey! Double Portion**

**అవమానమంతా మరిచేంత ఆనందము / ఆశీర్వాదము**

1. క్రిందికి వంగి సాగిలపడుము దాటిపోవాలి మేము అని అనగా,

నీ వీపును నేలకు వంచి దాటువారికి దారిని చేసినావుగా!

సీయోను లెమ్ము లెమ్ము, నీ బలము ధరియించు

నీకు వెలుగు వచ్చెను - నీకు వెలుగు వచ్చెను

నిన్ను బాధించినవారి చేతనే నా క్రోధ పాత్ర

మొత్తము త్రాగిస్తా నేను - మొత్తము త్రాగిస్తా

నువు తగ్గింపబడుట చూడకుందునా!

నీ అవమానం చూచి ఊరకుందునా!

నిను పైపైకి నేను హెచ్చించనా

2. విడువబడి ప్రయాసపడి గాలివాన చేత కొట్టబడినదానా!

తృణీకారమై దుఖ:పడి ఏ ఆదరణ లేకయున్నదానా!

విడనాడబడితివని నిను గూర్చి చెప్పబడదు

క్రొత్త పేరు పెడుతున్నాను - క్రొత్త పేరు పెడుతున్నాను

పాడైన దేశం అంటూ నీ భూమి పిలువబడదు

యిష్టురాలవు నువ్వు - యిష్టురాలవు

నిను నీలాంజనములతో  కట్టనా!

నీ కట్టడాన్ని మణులతో నిర్మించనా!

సూర్యకాంతములతో అలంకరించనా!

3. సంసారి పిల్లల కంటే విడువబడినదాని పిల్లలధికమగును

'ఈ స్థలము యిరుకు మాకు' అని చెప్పునంత విస్తారమగును

జయకీర్తనెత్తి నువ్వు ఆనందగానం చెయ్యి

జయగీతం ఎత్తాలి నువ్వు - జయగీతం ఎత్తాలి నువ్వు

నిన్ను సృష్టించినవాడు నీకు భర్తయైయున్నాడు

అవమానం తలంచకు నువ్వు - అవమానం

నీ పిల్లలకు నేనే ఉపదేశింతును.

అధిక విశ్రాంతి వారికి కలుగజేతును.

నిన్ను నీతి గలదానిగా స్థాపింతును.

**4.** ప్రభువు నన్ను మరచియున్నాడు అని సీయోను అనుకొననేల?

ఒంటరినై విడువబడితిని అని మనస్సులో బాధపడనేల?

తల్లైనా మరచునేమో నేను నిన్ను మరువలేను

నేనే నిను ఓదారుస్తాను - నేనే నిను ఓదారుస్తాను

ఒంటరియైనవాడు వేయిమంది అవుతారింక

బలమైన జనమౌదువు నువ్వు - బలమైన

నువు కుడి యెడమలకు వ్యాపింతువు.

శత్రు గవిని స్వాధీన పరచుకొందువు.

నువ్వు నీ నిందనంతా మరచిపోదువు.

**5.** నిమిష మాత్రం విసర్జించితిని గొప్ప వాత్సల్యంతో సమకూరుస్తా నిన్ను

నిత్యమైన కృపను చూపి నా నిబంధన నెరవేరుస్తాను నేను

బాధించువారు నీకు దూరంగా ఉందురు గనుక

భీతి నీ దగ్గరకు రాదు - భీతి నీ దగ్గరకు రాదు

నీకు విరోధముగా గుంపు కూడువారు నీ

పక్షంగా చేస్తాను నేను - పక్షంగా

నీ నీతి నా వలన కలుగుచున్నది.

న్యాయవిమర్శలో నీకే జయమున్నది.

నీపై ఏ ఆయుధము వర్ధిల్లకున్నది.